www.siridaily.com

తెలుగు డిజిటల్ న్యూస్

# సిరి

...People Voice

మంగళవారం, డిసెంబర్ 31, 2024 | సంపుటి-1 సంచిక-20 పేజీలు - 6

The Largest Readers
Local Digital Daily News Paper

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా విడుదల

- పట్టభద్రుల ఓటర్లు 11,953
- జిల్లాలో 21 పోలింగ్ కేంద్రాలు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వివరాలు 6లో

## మెదక్ నియోజకవర్గంలో గ్రామ దర్బార్

- ప్రజల వద్దకే ప్రజా పాలన
- ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



6



## కస్టోడియన్.. భూముల రగడ


- రియల్టర్లకు అమ్ముకుంటున్నకబ్జాదారులు
- దేశం విడిచివెళ్ళిన భూ యజమానులు
- వారసులు ఉన్నా పట్టించుకోని వైనం
- అక్రమార్కుల చెరలో వందల ఎకరాలు
- రంగంలోకి దిగిన భూమిలేని పేదలు
- సీపీఐ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా చదును చేస్తున్నపేదలు
- ప్రభుత్వం స్పందించకుంటే తామే స్వాధీనం చేసుకుంటాం



*భారతదేశంలో సొంత భూములు కలిగివుండి ఇతర దేశానికి వలస వెళ్ళిన భూములను ప్రభుత్వం కస్టోడియన్ భూములుగా గుర్తించింది. ఆ భూములపై అక్రమార్కుల కన్ను పడింది. వేల ఎకరాలు కలిగిన ఆ భూముల్లో కొందరు వందల ఎకరాల్లో కబ్జాలో ఉండి ఏళ్ళ తరబడి సాగు చేసుకుంటూ ఇతరులకు సైతం అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కస్టోడియన్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాల్సి ఉండగా అటువంటి చర్యలు ఏమీ కానరావడం లేదు. దీంతో అక్రమార్కులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తయారు చేసి ఆ భూములను కాజేయడానికి ప్రయత్నిసున్నారు. ప్రభుత్వం పేదలకు భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్నేళ్ళుగా సీపీఐ నాయకులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజపి చేస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. దీంతో భూమిలేని పేదలే రంగంలోకే దిగి ఆ భూమిని చదును చేసేందుకు పూనుకున్నారు. ఈ ఉదంతం సంగారెడి జిల్లా గుమ్మడిదల మండలం కొతపలి గ్రామ పంచాయతీ లక్ష్మాపూర్ ఆమ్లెట్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే...*

బాలోతు బాలు నాయక్
(శివంపేట్-సిరిన్యూస్)

2





## సీఎం కప్ క్రీడల్లో అత్య పాత్య పోటీలు

### మూడవ స్థానంలో నిలిచిన సంగారెడ్డి జట్టు

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 30(సిరిన్యూస్)** ప్రాచీన కాలం నుంచి వస్తున్న అత్య పాత్య క్రీడా చాలా ప్రాధాన్యత సంతరించుకుందని, ప్రభుత్వం ఈ ఆటను గుర్తించాలని క్రీడాకారులు కోరుతున్నారు. ఈ క్రీడ గురించి ఈతరం సమాజానికి అవగాహన లేకుండా పోయిందని తెలిపారు. కాగా సీఎం కప్ క్రీడల్లో భాగంగా అత్య పాత్య క్రీడలు ఈనెల 29లో సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించగా సంగారెడ్డి జిల్లా నుండి అత్య పాత్య అండర్ 17 బాలికల జట్టు విభాగంలో నిర్మల్ జిల్లాతో పోరాడి మూడవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా జట్టును జిల్లా స్పోర్ట్స్ అధికారి ఖాసీం బేగో, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్ నాయక్, జనరల్ సెక్రెటరీ ప్రకాష్, జాయింట్ సెక్రటరీ వశిరాం ట్రాసరి, సురేష్ అభినందనలు తెలిపారు.



## పడిపూజకు రావాలి

### మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వానం

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 30 (సిరి న్యూస్)** సదాశివపేటలోని అయ్యప్ప దేవాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఇరుముడి ,అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి రావాల్సిందిగా మాజీ మంత్రి హరీష్‌రావును సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , నాయకులు శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గురు స్వామి కోరారు. జనవరి 1న జరిగే మహా పడిపూజ కార్యక్రమం, చింత గోపాల్ గురు స్వామి షష్టిపూర్తి కార్యక్రమానికి రావాల్సిందిగా కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సత్యనారాయణ గౌడ్, ప్రకాష్ , నాయుడు గురు స్వామి , సోమ శేఖర్ గురు స్వామి, రాము గురు స్వామి, సాయి స్వామి తదితరులు ఉన్నారు.




## సీఎం కప్ పోటీలో మెదక్ హాకీ జట్టు గెలుపు

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 30 ( సిరి న్యూస్)** రాష్ట్రస్థాయి సీఎం క్రీడా పోటీల్లో భాగంగా హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న హాకీ పోటీలో మహబూబ్‌నగర్ పై 3/1 స్కోరుతో మెదక్ హాకీ టీం గెలుపొందింది. ఈ సందర్భంగా డిఎస్ఓ ఖాసిం బేగ్, కోచ్ ఇమ్రాన్, మేనేజర్ మామిడి రాహుల్, టీం జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో మరింత మెరుగైన ఆటతీరుగు ప్రదర్శిస్తామని కోచ్ ఇమ్రాన్ తెలిపారు.

# కస్టోడియన్ భూముల రగడ



- రియల్టర్లకు అమ్ముకుంటున్న కబ్జాదారులు
- దేశం విడిచివెళ్ళిన భూ యజమానులు
- వారసులు ఉన్నా పట్టించుకోని వైనం
- అక్రమార్కుల చెరలో వందల ఎకరాలు
- రంగంలోకి దిగిన భూమిలేని పేదలు
- సీపీఐ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా చదును చేస్తున్న పేదలు
- ప్రభుత్వం స్పందించకుంటే తామే స్వాధీనం చేసుకుంటాం

**(శివంపేట్-సిరిన్యూస్)** స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం నుండి పాకిస్తాన్ విడిపోయిన సమయంలో ప్రస్తుత సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ లక్ష్మాపూర్ ఆమ్లెట్ గ్రామ శివారులో ఉన్న 1-59 వరకు గల సర్వే నంబర్లలో ఈ ప్రాంతానికి చెందిన రహీంబక్ష్ మక్తేదార్‌ఖాన్ అనే వ్యక్తికి సంబంధించి 1,074 ఎకరాల భూమి ఉండేది. దేశ విభజన తర్వాత ఆ కుటుంబం పాకిస్థాన్‌కు వెళ్ళిపోయింది. 1955 సంవత్సరం వరకు కూడా అతని పేరు మీదనే ఆ భూములు రికార్డుల్లో కొనసాగినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం సీలింగ్ యాక్ట్ తేవడంతో భూమి కోల్పోవలసి వస్తుందని భావించిన రహీంబక్ష్ నల్లగొండ జిల్లాకు చెందిన 15 కుటుంబాలను ఈ ప్రాంతానికి తీసుకువచ్చి వారికి ఒక్కొక్కరికి కొంత భూమిని సాగు చేసుకోవడానికి అప్పగించారు. తదనంతరం రహీంబక్ష్ కుటుంబం పాకిస్థాన్‌కు వెళ్ళిపోవడంతో సాగు చేసుకుంటున్న కుటుంబాలు వందల ఎకరాలను స్వాధీనం చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కస్టోడియన్‌గా ఉన్న భూములను పేదలకు పంచాలని సీపీఐ ఆధ్వర్యంలో పలుమార్లు విన్నవించడమే కాకుండా ఉద్యమాలు చేశారు. ఈ నేపథ్యంలో అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్న శరత్ ప్రత్యేకంగా సర్వే చేయించి కబ్జాలో ఉన్నవారు 300 ఎకరాల్లో ఉన్నట్లుగా నిర్ధారించి మిగతా భూమి జోలికి పోవద్దని చెప్పినట్లు రైతులు, సీపీఐ నాయకులు చెబుతున్నారు. అయితే కబ్జాలో ఉన్నవారు సుమారు 500 ఎకరాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారని, కొంత భూమిని హైదరాబాద్‌కు చెందిన రియల్టర్లకు అమ్మినట్లు వారు ఆరోపిస్తున్నారు.

### పేదలకు పంపిణీ చేయాలి...

### టీఎం.ఖాలిక్, సీపీఐ రాష్ట్ర నాయకులు

లక్ష్మాపూర్ శివారులోని కస్టోడియన్ భూములను ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేయాలి. ఏళ్ళ తరబడి భూమి కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఆ భూమికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు సుమారు 500 ఎకరాలను కబ్జా చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. కబ్జాదారులు ఇతర ప్రాంతాలకు చెందిన రియల్టర్లకు లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏళ్ళ తరబడి ఎలాంటి భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం ముందుకు వచ్చి కస్టోడియన్ భూములను పంచితే తప్పేముంది. అధికారులు, ప్రభుత్వం స్పందించక పోవడంతోనే పేదలు ఆ భూములను స్వాధీనం చేసుకోవడానికి చదును చేస్తున్నారు. ఈ విషయాన్ని పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకుల దృష్టికి తీసుకెళ్ళామని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి కస్టోడియన్ భూములను పేదలకు పంపిణీ చేయాలి.

### నాలుగు రోజులుగా చదును చేస్తున్న పేదలు...

లక్ష్మాపూర్ శివారులోని కస్టోడియన్ భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని పలుమార్లు పేదలు, సీపీఐ నాయకులు డిమాండ్ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో గత నాలుగు రోజులుగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కస్టోడియన్ భూములను చదును చేస్తున్నారు. శివ్వంపేట, నర్సాపూర్ మండలాలకు చెందిన నిరుపేదలు వందలాది మంది ప్రతీరోజు ఈ ప్రాంతానికి చేరుకొని పొదలను, చిన్నచిన్న చెట్లను తొలగిస్తున్నారు. అయినా అధికారులు, పాలకులు స్పందించక పోవడం విడ్డూరంగా ఉంది.



## కేతకిలో ఎమ్మెల్యే మాణిక్ రావు పూజలు



**ఝరాసంగం, డిసెంబర్ 30 (సిరి న్యూస్):** దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయానికి అమావాస్య పురస్కరించుకొని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు నాయకులతో కలిసి ఆలయాన్ని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం ముందు అర్చకులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించరు.ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ లు,రమేష్,వీరన్న ఝరాసంగం మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశం,మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజీ సర్పంచులు బొగ్గుల జగదీశ్వర్, పరమేశ్వర్ పాటిల్,భోజీ రెడ్డి,కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ లు నీల వెంకటేశం,నరసింహ గౌడ్,నాయకులు ఏజాజ్ బాబా,షేక్ సోయల్,వెంకట్ రెడ్డి,నవాజ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,కిషన్,నాగేందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ టాలెంట్‌లో విద్యార్థుల ప్రతిభ

### చేగుంట ఎంఈవో నీరజ

**చేగుంట, డిసెంబర్ 30(సిరిన్యూస్)** టాలెంట్ పరీక్షల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని, భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని చేగుంట మండల విద్యాధికారి నీరజ తెలిపారు. స్థానిక గీతా పాఠశాలలో సోషల్ టాలెంట్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం నుండి పి.శ్రీనిజకు ప్రథమ, శివ తేజ ద్వితీయ, అక్షయ తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే తెలుగు మీడియం నుండి ప్రథమ బహుమతి నాగ చైతన్య, ద్వితీయ బహుమతి అరవింద్, తృతీయ స్థానం శిరీష గెలుపొందగా వీరికి ఎంఈవో నీరజ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీతా పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయులు కల్పన, చల్లా లక్ష్మణ్,పెంటా గౌడ్, నరసింహ రావు, యాదగిరి, నరసింహా రెడ్డి, పద్మ, సురేష్, ,విఠల్ రెడ్డి నంగునుర్ సురేష్ పాల్గొన్నారు.

# వివేకానంద జయంతి రోజున విగ్రహావిష్కరణ

- యువజన వారోత్సవాలను పురస్కరించుకొని వాలీబాల్, కబడ్డీ, ఓపెన్ టు ఆల్ క్రీడల టోర్నమెంట్ నిర్వహణ
- భారీ నగదు ప్రథమం 50 వేలు ద్వితీయ, 30 వేలు తృతీయం, 15 వేలు తో పాటు బహుమతులు
- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి

**గుమ్మడిదల,డిసెంబర్ 31(సిరి న్యూస్)** యువతకు ఆదర్శం స్వామి శ్రీ వివేకానంద విగ్రహావిష్కరణ తోపాటు యువజన వారోత్సవాలను పురస్కరించుకొని గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ టు ఆల్ వాలీబాల్ కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహించనున్నామని విజేతలకు భారీ నగదు బహుమతులు ప్రథమం 50 వేలు ద్వితీయం 30 వేలు తృతీయం 15 వేల తో పాటు బహుమతులను కూడా అందజేయనున్నట్లు గుమ్మడిదల స్వచ్ఛంద సంఘ సేవకర్త సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు ఇట్టి క్రీడోత్సవాలు 2025 జనవరి 10,11, 12 తేదీలలో నిర్వహిస్తున్నట్లు సూచించారు జనవరి 12 ఆదివారం సాయంత్రం 07:00 గంటలకు స్వామి శ్రీ వివేకానంద నూతన విగ్రహాన్ని ప్రతిష్టాపన అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని సూచించారు ఉత్సాహవంతులు క్రీడాకారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు వాలీబాల్ రిజిస్ట్రేషన్ ఫీజు ₹1000/-



సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ 8019230338,9849109338 కబడ్డీ రిజిస్ట్రేషన్ ఫీజు ₹1000/-చొప్పున ఏ విష్ణువర్ధన్ రెడ్డి 9885229962 ఇట్టి మొబైల్ నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ముఖ్య గమనిక క్రీడా నిర్వాహణలో అనువార్య కారణాలవల్ల ఏమైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే రేఫ్రీస్ బోర్డ్ దే తుది నిర్ణయం నియమ నిబంధనలను పాటిస్తూ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు వచ్చిన క్రీడాకారులకు భోజన వసతి, అకామిడేషన్ ఉంటాయన్నారు. అభ్యంతరాలు ఉన్నట్లయితే క్రీడా నిర్వహణ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని సూచించారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి హనుమంత్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ముగులయ్య మాజీ వార్డు సభ్యులు కె రవీందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ పడమటి లక్ష్మారెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, ఏ విష్ణువర్ధన్ రెడ్డి పడమటి వెంకట రెడ్డి, భాస్కర్ రెడ్డి, చెన్నంశెట్టి సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి వాసుదేవ రెడ్డి రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, సంజీవరెడ్డి కరుణాకర్ గౌడ్ పుల్ల సత్తయ్య చాకలి ప్రకాష్ నర్సింగ్ యాదవ్ నల్ల రాజు గౌడ్ మురళి బాబు సాయి యాదవ్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వద్దంటూ అఖిల పక్షం నేతల ధర్నా

## బొంతపల్లిలో నేషనల్ హైవే పై నిలిచిన ట్రాఫిక్



**మెదక్, డిసెంబర్ 31 (సిరి న్యూస్):** పేద ప్రజలు, రైతులు అధికంగా ఉన్న గ్రామాలను మునిసిపాలిటీ మారిస్తే పన్నుల భారం భరించలేమంటూ అఖిలపక్షం నేతలు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం చేపట్టిన కొత్త మునిసిపాలిటీ లకు ఏర్పాటుకు వ్యతిరేకంగా సోమవారం మెదక్ - హైదరాబాద్ నేషనల్ హైవే పై ధర్నా చేపట్టారు. నేతలందరూ రోడ్డుపై భైఠాయించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపో యింది. ఆందోళన ఎంతసేపటికి విరమించకపోవడం తో పోలీసులు బలవంతంగా ఆందోళనను విరమింపజేశారు..

# 12 మందికి క్షయ వ్యాధి లక్షణాలు



**అన్నారం, డిసెంబర్ 31(సిరిన్యూస్)** క్షయ వ్యాధి రహిత గ్రామం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అన్నారం గ్రామపంచాయతీ లో x ray camp నిర్వహించడం జరిగింది, ఇందులో 115 మందికి x ray పరీక్షలు నిర్వహించడం జరిగింది వీరిలో 12 మందికి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించడం జరిగింది మరియూ అట్టి వారికి తెమడ పరీక్ష చేసి చికిత్స ప్రారంభించడం జరుగును, మాజీ ఎంపీ టీసీ ప్రతాప్ రెడ్డి గారు, మాజీ సర్పంచ్ మురళీ గారు , కార్యదర్శి సంగీత గారు, dr s madhukar వైద్యాధికారి గారు , శ్రీనివాస్ MPHEO, దేవేందర్ stls, కృష్ణ టిబి dist co ordinator, chandu టిబి ఫీల్డ్ ఆఫీసర్, dr Sabha afreen MLHP, వసంత ANM,నస్రీన్, ఇర్ఫానా, సరిత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు phc Gummadidala,

# వృద్ధ మహిళ ఆవేదన విని చలించిన ఆనంద్ కృష్ణారెడ్డి



**బొల్లారం,డిసెంబర్ 31(సిరిన్యూస్)** వృద్ధ దంపతులకు ఆసరాగా నిలిచిన ఆనంద్ కృష్ణారెడ్డి వృద్ధాప్యం కారణంగా అనారోగ్యంతో మంచానికి పరిమితం అయిన భర్తతో నానా అగచాట్లు పడుతున్న ఓ వృద్ధి రాలి ఆవేదన విన్న బిజెపి బొల్లారం మున్సిపల్ ప్రెసిడెంట్ కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చలించిపోయారు. పింఛను తీసుకునేందుకు వచ్చిన ఆ వృద్ధ మహిళ ఆవేదన విన్న ఆనంద్ కృష్ణారెడ్డి బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ లో నివసిస్తున్న ఆ వృద్ధ దంపతుల ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితం అయిన రామకృష్ణ తో మాట్లాడి ఆయనకు భరోసా ఇచ్చారు. ఎలాంటి సమయంలో అయినా తాను ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా వారికి ఐదు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించారు.తనకు విషయం చేరవేస్తే వాహనం సదుపాయం, అలాగే వైద్య సహాయం అందిస్తానని ఆయన ఆ వృద్ధ దంపతులకు హామీ ఇచ్చారు. కొడుకుకన్నా ఎక్కువగా ఆప్యాయం గా పలకరించి తమకు సహకరించడంతో ఆనంద్ కృష్ణారెడ్డిని నిండుమనసుతో దీవిస్తూఅందరికి సాయం చేయాలని ఆకాంక్షించారు.

# మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదుద్దీన్ వర్ధంతి



**జహీరాబాద్; డిసెంబర్ 31 (సిరి న్యూస్)** జహీరాబాద్.కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించినయంపి సురేష్ కుమార్ షేట్కర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్. మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదుద్దీన్ గారి వర్ధంతి సందర్భంగా వారి నివాసం వద్ద వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని అయన చిత్రం పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఫరీద్దీన్ తో కలిసి మంత్రిగా పనిచేసిన గతన్నీ గుర్తు చేసుకుని, వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను వారి కుమారుడు తన్వీర్ గారు ముందుకు తీసుకు వేళ్తున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

## కోటగిరి పండ్లిక్ మహారాజ్ కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్, డిసెంబర్ (సిరి న్యూస్ 31)** కంగ్టి మండలం ముర్కుంజాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కోటగిరి పండ్లిక్ మహారాజ్ మరణించినందున విషయం తెలుసుకొని ఇంటికి వచ్చి కోటగిరి పండరి గారిని పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన, నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి. సిర్గాపురం మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి గారు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోటా ఆంజనేయులు సేటు, మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు,బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సాయ గౌడ్ కంగ్టీ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు జ్ఞానేశ్వర్ కురుమ నారాయణరెడ్డి సాయిరెడ్డి బాల్ రెడ్డి విజయరావు పండ్లిక్ గొండ సాయి గొండ దత్తు సాగర్ మారుతి కృష్ణ ఉన్నారు.

## మహిళా సంఘాలతో

# సమావేశమైన డిఆర్డిఓ



**సంగారెడ్డి, డిసెంబర్ 31 ( సిరి న్యూస్)** సీఈఓ సి ఈ ర్ పి గారి ఆదేశానుసారం జిల్లా మహిళా సమాఖ్యలో డిపిఎంలకు, ఏపిఎంలకు, సిసిలకు ఉపవిధులు నిబందనలు (Byelaw) గురించి ఈ రోజు డిఆర్డిఓ ఎం.జ్యోతి గారు ముఖ్య అతిదిగా విచ్చేసి ఐ. బి కార్యక్రమాలపై గ్రామ సంఘం, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్యల కొత్త ఉపవిధులను (byelaw)లో బాగంగా గ్రామ సంఘాల రిజిస్ట్రేషన్ మరియు గ్రామ సంఘాల పొదుపులు, వాటాదానంపై వివరించారు మరియు అన్నీ సమాఖ్యలు పాలకవర్గ విధులను వివరించడం జరిగింది అన్నీ సమాఖ్యలు అంతర్గత మరియు బహిర్గత ఆడిట్లను నిర్వహించుకొని శాస్త్రానాత్మక బాధ్యతలను నెరవేర్చుకోవాలని, చిన్న సంఘ స్టాయి నుండి జిల్లా సమాఖ్య వరకు నాయకత్వ మార్పిడి మార్చి - 2025 లోపు చేసుకొని నూతన పతాధికారుల ఆద్వర్యం లో సక్రమంగా సమావేశాలు నిర్వహించుకుంటూ ఆర్థికంగా ప్రతి సభ్యురాలు కోటీశ్వరాలిగా మరేటట్టు చూడాలని సూచించినారు ఇట్టి కార్యకరమలో అడిషనల్ డి ఆర్ డి ఓ కోట జంగా రెడ్డి, డి పి ఎం లు, ఏ పి ఎంలు అందరూ సీసీ లు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లా ఫోటో & వీడియో గ్రాఫర్స్

# నూతన కార్యవర్గం ఎన్నిక



**మెదక్, డిసెంబర్ (సిరిన్యూస్ 31)** జిల్లా అధ్యక్షులుగా కంచి ఆనంద్ ఫోటో అనేది ఒక్క ప్రతిబిభం ఒక్క కళ ఎన్నో చిత్రలను విచిత్రలను మనకు అందిస్తూది కొత్తగా విదేశాలకు వెళ్ళిన్నప్పుడు ఫోటో మనకు తియ్యటి జ్ఞాపకాలను అందిస్తుందని మెదక్ జిల్లా నూతన ఫోటో & విడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్ అన్నారు. సోమవారం రోజున మెదక్ జిల్లా కేంద్ర ములోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో ఫోటో విడియో గ్రాఫర్స్ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎప్పుడు అండగా ఉంటూ సహకారం వుంటూదని నూతన జిల్లా అధ్యక్షుడు కంచి ఆనంద్ ప్రధాన కార్యదర్శి కూచన శ్రీధర్ కోశాధికారి బండ చంద్ర శేఖర్ ఎన్నికయ్యారని తెలియజేశారు. ఈ ఎన్నికల్లో మూడు సంవత్సరాలు గాను ఎన్నికోవడం జరిగిందనిన్నారు.. ఎన్నికల్లో ఆరు రౌండ్లు జరువుగా ఉత్కంఠ భరితంగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో జిల్లా లోని ఫోటో గ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ ఓటు హక్కును వినియోచుకున్నారని చెప్పారు. మూడు సంవత్సరాలు ఫోటో గ్రాఫర్స్లకు భరోసా వుంటూనన్నాని తెలిపారు.ఈ ఎన్నికల్లో గెలిచిన అధ్యక్ష కార్యదర్శులకు రాష్ట్ర కార్యవర్గం చేతుల మీదుగా ఎన్నికల ధ్రువ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి కోశాధికారి మాధవ రెడ్డి రాష్ట్ర ముఖ్య సలహాదారాలు కేదార్ రెడ్డి రాష్ట్ర కుటుంబ భరోసా ఇంచార్జ్ నాగరాజు ఎన్నికల కమిటీ సభ్యులు శశి వర్ధన్ రెడ్డి తిమ్మరి శెట్టి రామకృష్ణ మంద రామకృష్ణ విగ్నేస్ రాజు విక్రమ్ ఎం శ్రీనివాస్ గిరి సురేందర్ చింతల రసవిందర్ జిల్లా ఫోటో గ్రాఫర్స్ విడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ పంపిణీ




**నారాయణఖేడ్; డిసెంబర్ (సిరిన్యూస్ 31)** నారాయణఖేడ్ నియోజవర్గం మనూరు మండల్ కామలాపూర్ తాండ పాఠశాలలో నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన భీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం ఎంఈఓ రాజా శేఖర్ షట్కర్ ,చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా తుకారాం మాట్లాడుతూ ఈ సమాజంలో కులామతా వర్గ బేధలు లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వంతో ఎదగాలని బుద్ధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంమే ఈ దేశానికి శరణమని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు సునీల్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండుద్రాక్షలో ఎన్నో పోషకాలు ఉన్నాయి

**మెదక్, డిసెంబర్ (సిరిన్యూస్ 30)** వీటిలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్స్, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఎక్కువగా పాస్ఫరస్, జింక్, కాపర్, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్లు కూడా ఉన్నాయి. ఈ డ్రైఫ్రూట్స్‌లో విటమిన్ బి, సిలు ఉంటాయి. మిగతా డ్రైఫ్రూట్స్‌తో పోలిస్తే ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. నిజానికీ వయసు పెరిగేకొద్దీ కణాలు దెబ్బతినడం మొదలవుతుంది. స్కిన్‌టోన్‌లో మార్పు రావడమే కాకుండా చర్మం వదులుగా మారుతుంది.ఎండుద్రాక్ష తినడం వల్ల చాలా కాలం పాటు అందంగా, యవ్వనంగా ఉంటారు.

# విశ్వకర్మ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక





**గుమ్మడిదల, డిసెంబర్ (సిరిన్యూస్ 31)** శ్రీ విశ్వకర్మ సంఘం గుమ్మడిదల ఈ రోజు సంఘంలో కొత్త బాడీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు, కె. రవింద్రా చారి, ఉపాధ్యక్షులు, వి. లక్ష్మణ్ చారి, ప్రధాన కార్యదర్శి, కె అశోక్ చారి, కోశాధికారి, సిహెచ్, రమేష్ చారి, కార్యనిర్వాహక అధికారి. కె. విఘ్నేశ్వర్ చారి. కార్యవర్గ సభ్యులు., ఆర్. భాస్కర చారి, ఆర్. నర్సింహాచారి, ఎ. క్రిష్ణాచారి, ఎన్. సత్యనారాయణ చారి, సలహాదారులు. ఆర్. సత్యనారాయణ చారి. కె. బద్రయ్య చారి.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.





# తహసీల్దార్ కార్యాలయం ముందు తండా వాసుల ఆందోళన

- కాస్తు చేస్తున్న భూములకు పట్టాపాస్ బుక్కులు ఇవ్వాలి

**రామచంద్రపురం, డిసెంబర్ 30(సిరిన్యూస్):** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం తహసీల్దార్ కార్యాలయం ముందు వెలిమెల లంబాడి తండా, కొండకల్ తండా వాసులు సోమవారం ఆందోళన నిర్వహించారు. 80 ఏళ్లుగా కాస్తు చేసుకుంటున్న భూములను కొంతమంది పెత్తందారులకు కట్టబెడుతున్నారని ఆరోపిస్తూ ధర్నా చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల బార్డర్‌లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎన్నో దశాబ్ధాలుగా తామే వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నామని అన్నారు. 1994 నుండి తమకు పట్టాలు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం నుండి ఇప్పటి దాకా అర్జీలు పెట్టుకున్నామని తెలిపారు. ఈ విషయంపై తామంతా హైకోర్టును ఆశ్రయించామని, నేటి వరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. కబ్జాలో ఉన్న తమని కాదని కొంతమంది బడా బాబులకు ఆ భూములను కట్టబెట్టడం సరికాదన్నారు. వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్న గిరిజనుల పొట్ట కొట్టొద్దని, వెంటనే సదరు భూములను తమకు కేటాయించాలని తండా వాసులు కోరారు.

# సెమీ ఫైనల్‌కు చేరిన మెదక్ జట్టు

- జిల్లా క్రీడల అధికారి నాగరాజు

**మెదక్, డిసెంబర్ 30(సిరిన్యూస్)** మెదక్ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మూడవ రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ పోటీలో మెదక్ జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకుందని జిల్లా క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు తెలిపారు. పురుషులకు అవుట్ డోర్ స్టేడియంలో, మహిళలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. మహిళల విభాగంలో నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, హనుమకొండ జట్టు గెలుపొందగా, పురుషుల విభాగంలో మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, హైదరాబాద్ జట్లు గెలుపొందాయి. మ్యాచులు ముగిసేసరికి పురుషుల విభాగంలో నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, హనుమకొండ జట్లు సెమీ ఫైనల్ చేరినట్లు తెలిపారు. మహిళల విభాగంలో నిజామాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, హైదరాబాద్ జిల్లా జట్లు సెమీఫైనల్ చేరాయి. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, SATG పరిశీలకుడు భరత్ కుమార్, పీడీలు శ్రీనివాసరావు, మాధవరెడ్డి, శ్యామ్, రవి, దేవేందర్ రెడ్డి, రాజేందర్, చంద్రమోహన్, అశోక్ గోవర్ధన్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు ప్రకటించాలి

- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 30(సిరి న్యూస్)** గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్త సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశంలో 15 కోట్లు జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో కులాల వారి మతాల వారీగా వారి వారి పండుగలకు, వారి గురువుల జయంతి కి ప్రతి ఒక్కరికి సెలవులు ప్రకటించింది. బంజారాలకు మాత్రమే సెలవు లేదు. భారతదేశంలో ప్రత్యేక వేష, భాష సాంస్కృతి సాంప్రదాయం గల జీవన విధానం కలిగి ఉన్నారని తెలిపారు. బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో ఏకైక లంబాడ భాషలో మాట్లాడే జాతి లంబాడ జాతి అలాంటి వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసి బంజారాలను చైతన్యపరిచి దశ దిశ చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేసిన బంజారాల మార్గదర్శి సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంస్కృతి సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజాలను నిర్వహించుకుంటారని తెలిపారు. ఆ రోజును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్ కు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజ సంఘాల నాయకులు లకావత్ కుమార్ నాయక్, అశోక్, సురేష్ నాయక్, మోహన్ నాయక్, కవిరం, సుభాష్ నాయక్, శ్రీకాంత్ నాయక్ ఓంకార్ లు పాల్గొన్నారు.





# భగలాముఖీ అమ్మవారికి అమావాస్య ప్రత్యేక పూజలు

- పబ్బ రమేష్ గుప్త ఆధ్వర్యంలో అన్నదానం
- తరలివచ్చిన భక్తజనం

**శివంపేట, డిసెంబర్ 30(సిరిన్యూస్)** శివ్వంపేటలోని భగలా ముఖీ శక్తిపీఠంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తిశ్రద్ధలతో వందలాది మంది భక్తులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వేంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహామంత్ర హవనము అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ దేవాలయానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా దాతలు పబ్బ రమేష్ గుప్త, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, శక్తిపీఠం అడ్మినిస్టేటర్ సూర్యం కుమార్ గౌడ్, పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రాజకీయాల్లో మున్నూరు కాపులు ముందుండాలి

## క్యాలెండర్ ఆవిష్కరించిన దేమె యాదగిరి

**రామాయంపేట, డిసెంబర్ 30(సిరిన్యూస్)** మున్నూరు కాపులు రాజకీయాల్లో ముందంజలో ఉండాలని, ఐక్యంగా ఉద్యమించినప్పుడే హక్కులు సాధించగలుగుతారని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేమె యాదగిరి తెలిపారు. సోమవారం ఆయన సంఘం 2025 సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నందున ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందుతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అల్లాడి నారాయణ, బీర రామచంద్రం, కర్ల వెంకటి, బాజ రామరాజు, నక్క సిద్ధ రాములు, నక్క శ్రీనివాస్, వీర ఆంజనేయులు, లాల నాగరాజు, బీర రాము, బోనగిరి శేఖర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట్ పోలీస్ స్టేషన్ ను అకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ



**శివంపేట్, డిసెంబర్ 30(సిరి న్యూస్)** శివంపేట పోలీస్ స్టేషన్ ను తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా స్టేషన్ రికార్డులు, క్రైమ్ ఫైళ్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా సిసి కెమెరాలు గురించి వాహనాల తనిఖీ గురించి సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది.

## నేడు ప్రత్యేక చర్యలు..

జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు ముమ్మరంగా జరుగుతాయని డీఎస్పీ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల కోసం ఏర్పాటు చేసే డీజేలు, అధిక శబ్దం చేసే బాక్స్‌లు వంటి నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, ఎస్సై మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురవుతున్న రాంరెడ్డి కుంట

## తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన రైతులు

**వెల్దుర్తి, డిసెంబర్ 30(సిరిన్యూస్)** వెల్దుర్తి మండలం ఏదులపల్లి గ్రామంలో రాంరెడ్డి ఆక్రమణకు గురవుతుందని గ్రామ రైతులు తహసీలార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 95లో ఏదుల కుంటను కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీంతో కుంట కనుమరుగయ్యే అవకాశం ఉందని తెలిపారు. వెంటనే అధికారులు సర్వే చేసి కుంటను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు డి.నరేందర్, బి.కుమార్, ఎస్.శ్రీనివాస్ బి.రాములు, రైతులు పాల్గొన్నారు

## మెదక్ నియోజకవర్గంలో గ్రామ దర్బార్

- ప్రజల వద్దకే ప్రజా పాలన
- ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 30(సిరిన్యూస్):** త్వరలోనే మెదక్ నియోజక వర్గంలో గ్రామ దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రటన విడుదల చేస్తూ గ్రామ దర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్డీఓ తో పాటు అధికారులు పాల్గొంటారని చెప్పారు. ఈ గ్రామ దర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలు, వారి విధివిధానాలు అదే విధంగా వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టితో ఈ కార్యక్రమం ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా అధికారులు కూడా ప్రజలతో కలిసే విధంగా ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు వీలవుతుందని చెప్పారు. ప్రజల సమస్యలను నేరుగా పర్యవేక్షించి జిల్లా యంత్రాంగం తో పాటు సమస్యల పరిష్కారానికి గ్రామాల్లోనే గ్రామ దర్బార్ లను ఏర్పాటు చేసి ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి మారుమూల గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామ దర్బార్ ద్వారా ఎప్పటికికప్పుడు పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం తోడ్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా విడుదల

- పట్టభద్రుల ఓటర్లు 11,953
- జిల్లాలో 21 పోలింగ్ కేంద్రాలు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, డిసెంబర్ 30 (సిరిన్యూస్)** ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను సోమవారం ప్రచురించినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం, పట్టభద్రుల ఓటరు జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ జాబితా రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వద్ద, పట్టభద్రుల నియోజకవర్గ నియోజకవర్గ స్టేషన్ల వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు, అలాగే పట్టభద్రులు తమ ఓటర్ జాబితాను వివరాలను పరిశీలించి, సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా జిల్లాలో 21 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, పురుషులు 766, స్త్రీలు 515 ఉండగా మొత్తం ఓటర్లు 1281 మంది ఉన్నారు. అలాగే పట్టభద్రుల ఓటర్ జాబితా వివరాలను తెలియజేస్తూ మొత్తం 22 పోలింగ్ స్టేషన్లు ఉండగా, పురుషులు 8533, స్త్రీలు 3420 మంది ఓటర్లు ఉండగా మొత్తం 11,953 మంది ఉన్నట్లు తెలిపారు.

# మైనర్లకు బైకులిస్తే కేసులు

- నూతన సంవత్సర వేడుకల్లో డీజేలు బంద్
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 30(సిరిన్యూస్)** నూతన సంవత్సర వేడుకల్లో మైనర్లు బైకులను నడిపితే బైక్ యజమానులపై కేసులు నమోదు చేస్తామని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మద్యం సేవించే వారిపై నిఘా పెడతామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు ఉంటాయన్నారు. నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని ఆదేశిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు బైక్ ఇస్తే ఇచ్చిన వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రి వేళల్లో విధి దీపాలు పగలగొట్టినా, ఇతర ప్రైవేటు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే విధంగా ప్రయత్నించినా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఎవరైనా పోలీస్ అంక్షలను అతిక్రమిస్తే 100 కు డయల్ చేయాలని జిల్లా ప్రజలకు సూచించారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- 72 దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్, డిసెంబర్ 30(సిరిన్యూస్)** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా 72 ఆర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ధరణి-18, పింఛన్లు-04, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు-18, రుణమాఫీ 7, ఇతర సమస్యలు 25 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పీడి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహం కోసం గీతం అవగాహన

### పలు కంపెనీలతో విడివిడిగా ఒప్పందాలు

**పటాన్‌చెరు, డిసెంబర్ 30(సిరిన్యూస్)** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, ఆవిష్కరణలను ప్రోత్సహించి, భవిష్యత్ నాయకులుగా, వ్యవస్థాపకులుగా వారు ఎదగడానికి మార్గం సుగమం చేసేలా ఇటీవల మూడు కీలకమైన అవగాహనా ఒప్పందాలను విడివిడిగా చేసుకుంది. చెన్నా డిజిటల్ సొల్యూషన్స్ (సీడీఎస్), స్ట్రక్చరల్ సొల్యూషన్స్ (ఎస్ఎస్), ఇంక్లెన్ ఇన్వెన్షన్స్ (ఐఐ)లతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. పరిశ్రమలో విశ్వవిద్యాలయ సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఎంవోయూలపై సంతకం చేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థులకు ఇంటర్న్ షిప్, ప్లేస్ మెంట్ అవకాశాలను అందించడంపై సీడీఎస్ తో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందం దృష్టి పెడుతుంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగుపరచి, వారిని ఆయా రంగాలకు తగ్గ నిపుణులుగా తీర్చిదిద్దడానికి స్ట్రక్చరల్ సొల్యూషన్స్ తోడ్పడుతుంది. గీతంలో సిలికార్ కోర్ ఏఐ ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఇంక్లెన్ ఇన్వెన్షన్స్ ఏర్పాటు చేస్తుంది. ఇది సిస్టమ్-ఆన్-చిప్ (ఎస్ఓసీ) ప్లాట్ ఫారమ్ లలో కృత్రిమ మేథతో నడిచే వీడియో అనలిటిక్స్, ప్రసార పరిష్కారాలలో ప్రత్యేకత కలిగి ఉంది. మూడేళ్ల పాటు




అమలులో ఉండే ఈ ఒప్పందాలపై గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, సీడీఎస్ ఎండీ డి.సత్యనారాయణ చెన్నప్రగడ, ఎస్ఎస్ ఎండీ ఈ.ద్వారకానాథ్, ఐఐ సహవ్యవస్థాపకుడు, సీటీవో డాక్టర్ బి.ప్రదీప్ కుమార్ సంతకాలు చేశారు. గీతం ప్రతినిధులు డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, ఫకృద్దీన్ షేక్, దామోదర్ తదితరులు ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యాలు విద్య, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ముఖ్యమైన దశను సూచిస్తున్నాయని, పరిశ్రమ ప్రముఖులతో కలిసి పనిచేయడం ద్వారా గీతం విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, వాస్తవ ప్రపంచ అనుభవంతో సన్నద్ధం చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ గుణశేఖరన్ పేర్కొన్నారు. ఆవిష్కరణ, వ్యవస్థాపకత, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సన్నద్ధం చేయడం కోసం ఈ అవగాహనా ఒప్పందాలు ఉపకరిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.